శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామాన్య భక్తులకే ప్రాధాన్యం

చిత్తూరు జననేత న్యూస్: శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామాన్య భక్తులకే ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. ఆలయ పరిపాలన భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులోభాగంగా 21 అంశాలను అజెండాగా చర్చించి ఆమోదం తెలిపారు.



సమావేశం అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ, రూ.500 రాహుకేతు పూజా టిక్కెట్టును రద్దు చేస్తున్నామన్నారు. రూ.750, రూ.1,500, రూ.2,500 టిక్కెట్ల ధరలను యథావిధిగా కొనసాగిస్తామన్నారు. రూ.5వేల టిక్కెట్టును వెయ్యి పెంచి రూ.6వేలుగా కొనసాగిస్తామన్నారు. సామాన్య భక్తుల కోసం రూ.వందతో సామూహిక రాహుకేతు పూజా విధానానికి శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. ప్రతి బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఆధార్, రేషన్‌కార్డు కలిగిన సామాన్య భక్తులైన 2వేలమందికి రెండు బ్యాచులుగా పూజలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం

కర్నూలు, జననేత న్యూస్: విధి నిర్వహణ, శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా గడిపే పోలీసు సిబ్బంది సంక్షేమానికి అత్యధిక ప్రాధా న్యం ఇవ్వనున్నట్లు ఎస్పీ సునీల్ షెరాన్ తెలిపారు.



పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ 12మంది పోలీసులు, హోంగార్డులు, సిబ్బంది సమస్యలను స్వయంగా అడిగి తెసుకుని పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సిబ్బంది సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా సమస్యలను తొలగించి ప్రజలకు మెరుగైన సేవలందించడమే తమ లక్ష్యమని చెప్పారు

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



అనంతపురం జననేత న్యూస్: పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంతరావు అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. స్థానిక సూర్యానగర్ సర్కిల్‌లో జరుగుతున్న పారిశుధ్యపనులను ఆయన క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. శానిటేషన ఇనస్పెక్టర్లు, స్వర్ణవార్డు సచివాలయం శానిటేషన్ సెక్రటరీలు ఉదయం, మధ్యాహ్నం క్షేత్రస్థాయిలో విధులకు హాజరై సిబ్బంది హాజరునమోదు చేయాలని ఆదేశించారు. పాతూరులో పూలదుకాణం వద్ద వ్యాపారం చేస్తున్న తోపుడుబండ్ల వ్యాపారులు తప్పనిసరిగా చెత్తబుట్టలు ఏర్పాటు చేసుకోవాలని, రోడ్లపై చెత్త వేయరాదని సూచించారు. వ్యాపారం ముగిసిన తరువాత చెత్తను సమీపంలో ఏర్పాటు చేసిన డంపర్‌బినలో వేయాలన్నారు. పారిశుధ్యం మెరుగునకు కచ్చితంగా నిబంధనలు పాటించాలని సూచించారు. అహుడా ఆధ్వర్యంలో నిర్మించనున్న పింక్‌టాయిలెట్ల కోసం కేవి?సఆర్ ప్రభుత్వ బాలికల కళాశాల, పాతూరు ప్రాంతాల్లో ఈఈ షాకీర్ హుస్సేన, డీఈలు సత్యనారాయణ, వెంకటసుబ్బయ్యలతో కలిసి స్థలాన్ని కమిషనర్ పరిశీలించారు

జర్నలిస్టులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

అనంతపురం జననేత న్యూస్: వర్కింగ్ జర్నలిస్టులు నిత్యం పని ఒత్తిడితో ఉంటారని, ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆనంద్ సూచించారు.



ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్, జర్నలిస్ట్ డెవలప్‌మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని కలెక్టర్ కాన్ఫరెన్స హాల్‌లో వర్కింగ్ జర్నలిస్టులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. మచ్చా రామలింగారెడ్డి, మీనాక్షమ్మ ఫౌండేషన చైర్మన రవికాంత రమణ, డాక్టర్ మదనమోహనరెడ్డి, సమాచార శాఖ ఏడీ బాలకొండయ్య పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఆంధ్రజ్యోతి రవికుమార్, కాలవ రమణ కుటుంబాలకు జిల్లా యంత్రాంగం తరఫున కావాల్సిన సహకారం అందిస్తామన్నారు. వారి కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు ఎప్పుడూ పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందని, జర్నలిస్టులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోర్రారు

ప్రతిపక్ష పార్టీలు ఏం సాధించాయి...?



అమరావతి, జననేత న్యూస్: లోక్‌సభలో మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులను వ్యతిరేకించిన ప్రతిపక్ష పార్టీలు ఏం సాధించాయో ప్రశ్నించుకోవాలని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ సూచించారు. 'దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోనుండడం, మహిళా రిజర్వేషన్ బిల్లు వాయిదా పడడం పచ్చినిజం. అటు దక్షిణాదికి గానీ, ఇటు మహిళలకు గానీ న్యాయం జరగలేదన్నారు. ఒకవేళ 2026 జనాభా లెక్కల ప్రకారమే గనక ముందుకు వెళితే, దక్షిణాది రాష్ట్రాల పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. కుటుంబ నియంత్రణ పాటించి క్రమశిక్షణతో వ్యవహరించినందుకు దక్షిణాదికి ఇది ఒకరకమైన శిక్షగానే పరిణమిస్తుంది' అని జగన్ పేర్కొన్నారు.

కష్టపడిన ప్రతి కార్యకర్తనూ గుర్తిస్తాం

పార్టీ శ్రేణుల శిక్షణ తరగతుల్లో చంద్రబాబు



అమరావతి, జననేత న్యూస్: 'తెలుగుదేశం పార్టీలో తొలి నుంచీ కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తూ వచ్చాం. కష్టపడి ప్రతి కార్యకర్తనూ గుర్తించి పదవులు ఇచ్చే కొత్త వ్యవస్థను లోకేశ్ తీసుకువచ్చారు' అని సీఎం చంద్రబాబు అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన ఆయన పార్టీ శ్రేణుల శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. కాఫీ కబుర్లు కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు మాట్లాడారు. 'ఇటీవల మండల స్థాయి నాయకులకూ పార్టీలో కీలకమైన పొలిట్‌బ్యూరోలో చోటు కల్పించాం. ఇదే విధానాన్ని ముమ్ముందు మరింత విస్తృతంగా అమలు చేస్తామని, పార్టీ కార్యకర్తలందరూ తాజా రాజకీయ పరిణామాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలన్నారు. కార్యకర్తలకు ఆర్థిక సాధికారత కల్పించేందుకు ఆలోచన చేస్తున్నామని, న్యాయబద్ధమైన ఆదాయ మార్గాన్ని కల్పించి ప్రతి కార్యకర్త సొంత కాళ్లపై నిలబడేలా చేయాలన్నదే పార్టీ లక్ష్యం. పార్టీ కమిటీల్లో సీనియర్లను గౌరవించుకుంటూనే యువతకు పెద్దపీట వేశామన్నారు. దామాషా ప్రకారం ప్రతి కులానికీ ప్రాతినిధ్యం కల్పించాలన్నది టీడీపీ విధానమన్నారు. దానికి అనుగుణంగా పార్టీ కమిటీల్లో అన్ని వర్గాలకూ ప్రాధాన్యం కల్పించాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

వినికిడి లోపం చికిత్సకు అత్యాధునిక వైద్యం

మంత్రి సత్యకుమార్



అమరావతి, జననేత న్యూస్: వినికిడి లోపం కలిగిన వారికి అత్యంత ఉన్నత వైద్యాన్ని కూటమి ప్రభుత్వం చేరువ చేస్తోందని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. బెరా (బ్రెయిన్ ఏవోక్డ్ రెస్పాన్స్ ఆడియో మెట్రీ), ఇంపిడెన్స్ ఆడియో మెట్రీ, ప్యూర్ టోన్ ఆడియో మెట్రీ పరికరాలను అవసరమైన జిల్లా, ప్రాంతీయ ఆసుపత్రుల్లో సమకూరుస్తోందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. వినికిడి లోపం కలిగిన వారికి ఉన్నత వైద్యాన్ని అందించాలంటే ఈ మూడు రకాల వైద్య పరికరాలు ఉండాలని.. అయితే కొన్ని ఆసుపత్రుల్లో ఒకటి ఉంటే మరోకటి లేదని, మరికొన్ని చోట్ల అసలు ఒక్క పరికరం కూడా అందుబాటులో లేదన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులపై అధ్యయనం చేశారని, వారి సూచనల మేరకు సుమారు రూ.20 కోట్లతో బెరా, ఇంపిడెన్స్, ప్యూరోటోన్ ఆడియో మెట్రీ పరికరాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా ఆసుపత్రుల్లో సమకూరు స్తున్నామని మంత్రి వివరించారు. ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో సౌండ్ ప్రూఫ్ రూములను కూడా సిద్ధం చేస్తున్నామని చెప్పారు. వీటిని ఆసుపత్రుల్లో అందుబాటులోనికి తెచ్చే పనులు 80 శాతం వరకూ పూర్తయ్యాయని, మిగిలిన వాటిని మరో నెలలోగా సిద్ధం చేస్తామని వివరించారు. సదరం కింద జరిగే వైకల్య నిర్ధారణ పరీక్షలకు ఈ పరికరాలు బాగా ఉపయోగపడనున్నాయన్నారు. బాధితుల వినికిడి లోపాన్ని సూక్ష్మస్థాయిలో గుర్తించి సర్టిఫికెట్లు జారీ చేసేందుకు వీలవుతుందని వెల్లడించారు. వీటి ఏర్పాటుకు దాదాపు ఒక్కో ఆస్పత్రికి దాదాపు రూ.35 లక్షల వరకూ ఖర్చు చేస్తున్నట్టు మంత్రి వెల్లడించారు.

రాష్ట్రానికి 20లక్షల సోలార్ కనెక్షన్‌లు: మంత్రి రవికుమార్



ప్రకాశం, జననేత న్యూస్: పీఎం సూర్యఘర్ పథకంలో మన రాష్ట్రానికి 20లక్షల కనె క్షన్‌లు మంజూరయ్యాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని మల్లంపేట గ్రామ ఎస్సీ కాలనీలో 44 గృహాలకు మంజూరైన ఉచిత సోలార్ యూనిట్లను ఆయన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో కలిసి ప్రారంభించారు. గృహాలపై ఏర్పాటు చేసిన రూఫ్‌టాప్ ప్యానల్స్ వద్దకు వెళ్లి వాటి పనితీరును పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి రవికుమార్ మాట్లాడుతూ సోలార్‌ను సద్వినియోగం చేసుకుంటే రాబోయే రోజుల్లో మన ఇంటిపైన మనమే కరెంట్ ఉత్పత్తి చేసుకుంటామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 200 యూనిట్ల కరెంట్ వినియోగించే ఎస్సీ, ఎస్టీలకు ఆరు లక్షల సోలార్ కనెక్షన్లు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అందులో దర్శి నియోజకవర్గానికి రూ.50.39 కోట్లతో 4,039 మంజూరయ్యా యన్నారు. మల్లంపేటలో 44 గృహాలపై ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బీసీ, ఓసీలకు సబ్సిడీ అవకాశం ఉందన్నారు. రోజురోజుకు కరెంట్ వినియోగం, ఖర్చులు, చార్జీలు పెరుగుతు న్నాయన్నారు. వీటిని తగ్గించేందుకు సమాజంలో వచ్చే కొత్తకొత్త మార్పులను అందిపుచ్చుకునేలా సీఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మంచి కార్యక్రమాలు చేపడుతున్న ప్రజాప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పేదలకు మేలు చేయాలని తలంచి పనిచేసేది ప్రజా ప్రభుత్వమన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసిమెలిసి పనిచేసి టీడీపీని గెలిపించాలని కోరారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వం తొమ్మిదిసార్లు కరెంట్ చార్జీలను పెంచి ప్రజలకు ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పాటు చేసిన సోలార్‌తో ఆర్థికంగా ఎంతో ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఈఈ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, దర్శి మునిసిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మల్లంపేట మాజీ సర్పంచ్ వల్లపునేని వెంకటస్వామి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు వడ్లమూడి చెన్నయ్య, వైస్ ఎంపీపీ వడ్లమూడి వెంకటేశ్వర్లు, టీడీపీ మండల అధ్యక్షుడు మోడి ఆంజనేయులు, మాజీ అధ్యక్షుడు ఎన్.శివకోటేశ్వరరావు, మోడి వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు పులిమి రమణాయాదవ్, దర్శి ఏఎంసీ డైరెక్టర్లు ఎస్.నాగసుబ్బారెడ్డి, కుందుర్తి లక్ష్మణ్, పార్టీ మండల కార్యదర్శి పి.సత్యానందం, టీడీపీ నాయకులు వీరపనేని వెంకన్నచౌదరి, కామేపల్లి చెంచయ్య తదితరులు పాల్గొన్నారు

ఒంగోలు డెయిరీని పునఃప్రారంభించేలా చర్యలు

ఒంగోలు జననేత నూ౦టర్శీణ:: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఒంగోలు డెయిరీని పునఃప్రారంభించేలా చర్యలు తీసుకుం టానని 20 సూత్రాల కార్యక్రమ అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ హామీ ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో జిల్లాకు చెందిన రైతులు ఆయన్ను కలిసి సమస్యను వివరించారు. డెయిరీ



పునరుద్ధరణ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి మేలు జరిగేలా చర్యలు తీసుకుంటానని దినకర్ చెప్పారు. గత పాలకులు డెయిరీని ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. రైతులు సుముఖంగా లేకపోవడంతో సదరు సంస్థలు సైతం డెయిరీని నడపలేని స్థితికి చేరుకున్నాయన్నారు. పాల ఉత్పత్తిదారులు డెయిరీని ప్రారంభించాలని వినతిపత్రం ఇచ్చారని, ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి వారికి మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. దినకర్‌ను కలిసిన వారిలో బీజేపీ కిసాన్ మోర్చ అధ్యక్షుడు కావూరి వాసుతోపాటు పలువురు పాడి రైతులు ఉన్నారు.

పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణం

కలెక్టర్ రాజకుమారి



కర్నూలు జననేత న్యూస్: జిల్లాకు వచ్చే పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అటవీ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను వినియోగించు కోవాలన్నారు. ఈ దిశగా తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. బనగానపల్లి మండలం గులాం అలీబాద్‌లో ఫారెస్ట్ యాక్ట్ సెక్షన్ 16 కింద డీకేటీ, ఆక్రమణలపై నివేదిక సమర్పిం చాలన్నారు. సర్వనరసింహస్వామి ఆలయాభివృద్ధికి అవసరమైన పాత గెజిట్ ప్రతులను సమర్పించాలన్నారు. ఆత్మకూరు పరిధిలో రిజర్వ్ ఫారెస్ట్‌గా వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని, శ్రీశైలం దేవస్థానం నుంచి రావాల్సిన నిధులను త్వరగా మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్పీ సునీల్ షెరాన్ మాట్లాడుతూ శ్రీశైలం ముఖద్వారం నుంచి సాక్షి గణపతి ఆలయం వరకు రహదారి వెడల్పు చేయడం, సాక్షి గణపతి ఆలయం వద్ద పార్కింగ్ సౌకర్యాలను విస్తరించడంపై చర్యలు తీసుకోవాలన్నారు. జేసీ కార్తీక్, ప్రాజెక్ట్ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్‌మీనా, ఆత్మ కూరు డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అపావు, డీఎఫ్‌వో నాగమునీశ్వరి, డీఆర్వో రామునాయక్, సర్వే ఏడీ శ్రీరామ్ మోహన్, డీఎంజీవో వేణుగోపాల్, దేవాదాయ శాఖ అధికారి మోహన్ పాల్గొన్నారు

ఆపరేషన్ల వివరాలు ఆనలైన్‌లో నమోదు చేయండి

డీఎంహెచ్‌వో కామేశ్వర ప్రసాద్

కర్నూలు, జననేత న్యూస్: జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో నిర్వహించిన కంటి ఆపరేషన్లకు సంబంధించిన రోగుల వివరాలు జాతీయ అంధత్వ దృష్టి లోప నివారణ వెబ్‌పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని డీఎంహెచ్‌వో డా.వై.కామేశ్వర ప్రసాద్



ఆదేశించారు. జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయంలో కంటి ఆపరేషన్లను నిర్వహిస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల సూపరింటెండెంట్లు కంటి వైద్యులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్న ఆసుపత్రులు తప్పనిసరిగ్గా ఎనపీసీబీ, వీఐ పోర్టల్‌లో రోగుల వివరాలు నమోదు చేయాలన్నారు. ఏప్రిల్ 1 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. సమావేశంలో డీసీహెచఎస్ జఫ్రుల్లా, జిల్లా అంధత్వ నివారణ సంస్థ కోఆర్డినేటర్ డా.హిమ బిందు, ఎమ్మిగనూరు, ఆదోని ఆసుపత్రి వర్గాలు పాల్గొన్నారు. నిర్జీవ జననాలపై సమీక్ష: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం డీఎంహెచవో కామేశ్వర ప్రసాద్ అధ్యక్షతన నిర్జీవ జననాలపై సమీక్ష నిర్వహించారు. కర్నూలు జీజీహెచ గైనిక్ హెచవోడీ డా.సావిత్రి, పీడీయాట్రిషన డా. ప్రకాష్, అనస్థీషియా ప్రొఫె సర్ డా. మురళీప్రభాకర్ సమీక్ష జరిపారు. జనవరి నెలలో జరిగిన నిర్జీవ జననంపై పూర్తి స్థాయి విచారణ జరిపారు. కార్యక్రమంలో డీసీహెచవస్ డా.జఫ్రుల్లా, 104 నోడల్ ఆఫీసర్లు, బాబా ఫకృద్దీన, సీహెచవో అన్నపూర్ణ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చర్యలు

కర్నూలు, జననేత న్యూస్: పశ్చిమ ప్రాంతంలో వేసవిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ అన్నారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో డీఈ విద్యాసాగర్‌తో కలిసి ఆయన పర్యటించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గోనెగండ్ల, అలువాల, గుడికల్లు, చిన్నకొత్తిలి, హలహర్తి, నాగలదిన్నె గ్రామాల్లో, మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి, పెద్దకడుబూరు, రాంపురం, సూగురు ఎస్-ఎస్ ట్యాంక్‌లను పరిశీలించారు. మనోహర్ మాట్లాడుతూ తుంగభద్ర దిగువ కాలువ నీరు ఈ నెలాఖరి వరకు విడుదల కావచ్చని, ఆయా గ్రామాల్లోని పంచాయతీ సిబ్బంది, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఎస్ఎస్ ట్యాంక్‌లను ఎల్ఎల్‌సీ నీటితో నింపాలని కోరారు. గోనెగండ్లలోని ఎస్-ఎస్ ట్యాంక్ దగ్గర ఏర్పాటుచేస్తున్న మైక్రోఫిల్టర్ పనులను సైతం పరిశీలించారు. ఏఈ శ్రీనివాసరెడ్డి, కాంట్రాక్టర్ అడ్వకేట్ చంద్రశేఖర్, టీడీపీ నాయకులు బేతాల బడేసా, వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

514 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు

జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి

ఒంగోలు, జననేత న్యూస్: జిల్లాలోని ఐదు మండలాల పరిధిలో ఏడు క్లస్టర్లలో కొనుగోలు కేంద్రాల ద్వారా 514 మెట్రిక్ టన్నుల ధాన్యంను సేకరించినట్లు జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై పౌరసరఫరాల సంస్థ, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రబీ సీజన్‌లో 81,421 ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేయగా 2,01,251 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. జిల్లాలోని 41 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యంను రైస్ మిల్లులకు రవాణా చేస్తామన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారులు పలు అంశాలను జేసీ దృష్టికి తెచ్చారు. జిల్లాలో రైతులు అధిక మొత్తంలో సన్నరకాల వంగడాలు సాగు చేశారని, అందులో ఎక్కువభాగం బహిరంగ మార్కెట్లో చెప్పారు. దీనిపై జేసీ మాట్లాడుతూ మండల, గ్రామ వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది, రైతులతో సమావేశం ఏర్పాటు కొనుగోలు ప్రక్రియ, మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో అధికారులు వరలక్ష్మి, శ్రీనివాసరావు పాల్గొన్నారు



తిరుపతిలో ఈట్ స్ట్రీట్ ప్రారంభం



తిరుపతి, జననేత న్యూస్: తిరుపతి నగరంలో ఈట్ స్ట్రీట్‌ను రాత్రి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ వెంకటేశ్వర్, కమిషనర్ మౌర్య ప్రారంభించారు. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డులో ఈట్ స్ట్రీట్‌ను ఏర్పాటు చేయగా మాజీ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్సీ మునికృష్ణ, మాజీ కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులతో కలిసి దుకాణాలను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, దాదాపు రూ.1.63 కోట్లతో 14 కంటైనర్ల ద్వారా అన్ని రకాల ఆహార పదార్థాలు ఒకేచోట లభించేలా ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఆహార పదార్థాలు 24 గంటలపాటు అందుబాటులో ఉంటాయని చెప్పారు. కమిషనర్ మాట్లాడుతూ, మే ఒకటో తేదీనుంచి అన్ని దుకాణాలు అందుబాటులోకి వస్తాయన్నారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, గంగమ్మ ఆలయ చైర్మన్ మహషయాదవ్, టీడీపీ నాయకులు ఆముదాల తులసీరాం, ఆనంద గౌడ్, పత్తిపాటి వివేక్, అనిల్ రాయల్, రామ్మోహన్, గురవయ్య యాదవ్, అధికారులు పాల్గొన్నారు

ఖైదీలు సత్ప్రవర్తన అలవర్చుకోవాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి

కర్నూలు జననేత న్యూస్: క్షణికావేశంలో తప్పులు చేసి జైలు జీవితాన్ని గడుపుతున్న ఖైదీలు సత్ప్రవర్తన అలవర్చుకుని తమ శిక్షా కాలాన్ని పూర్తి చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి తెలిపారు. పంచలింగాలలోని జిల్లా జైలును ఆయన తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీలనుద్దేశించి మా ట్లాడుతూ ప్రతి జైలులో ఒక అడ్వకేట్, ఒక పారా లీగల్ వలంటీర్లతో కూడిన విజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ఉంటుందని వారు ఖైదీలకు ఉచితంగా న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. 70 ఏళ్ల వయస్సు పైబడిన ఖైదీలకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించి త్వరగా బెయిల్ మంజూరుయ్యేలా కృషి చేస్తారన్నారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీలకు అందించే ఆహారం, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఖైదీలు ప్రతి వాయిదాకు ఖచ్చితంగా కోర్టుకు హాజర య్యేలా చర్యలు తీసుకోవాలని జైలు అధికారులకు సూచించారు. జైలులో ఏవైనా సమస్యలు ఉంటే ఖైదీలు హెల్ప్‌లైన్ నెంబర్.15100కు, సమీప పో లీస్ స్టేషన్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరామచంద్రరావు, లీగల్ ఎయిడ్ క్లీనిక్ న్యాయవాది చిన్న రామ్‌దాసు తదితరులు పాల్గొన్నారు



పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటిన్‌లు



ప్రకాశం, జననేత న్యూస్: పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం అన్నా క్యాంటిన్‌లను ఏర్పాటు చేసిందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 62 అన్నా క్యాంటిన్‌లను సీఎం చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభించారు. అందులో భాగంగా దర్శి పట్టణం కురిచేడు రోడ్డులో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటిన్‌ను డాక్టర్ లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించాలన్న లక్ష్యంతోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు నడిపించేందుకు సీఎం చంద్రబాబు పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటిన్‌లు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. రోజూ కేవలం ఐదు రూపాయలకు ఉదయం టిఫిన్ , భోజనం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, కమిషనర్ శ్రీరామ్మూర్తి, మన్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఏఎంసీ చైర్మన్ దారంనాగవేణి సుబ్బారావు, తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, కురిచేడు, ముండ్లమూరు, తాళ్లూరు, దొనకొండ మండలాల టీడీపీ అధ్యక్షులు పిడతల నెమలయ్య, కూరపాటి శ్రీనివాస్యూరావు, మేడగం వెంకటేశ్వరరెడ్డి, మోడి ఆంజనేయులు, దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షుడు పుల్లలచెరువు చిన్న, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ మాడపాకుల శ్రీనివాసరావు, రాష్ట్ర నాటక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ బీ ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు